

# సుఖీభవ

## రొమ్ములపై అవగాహన

మన దేశంలో ఏటా లక్ష మంది కొత్తగా రొమ్ము క్యాన్సర్ బారినపడుతున్నారని అంచనా. పట్టణ ప్రాంత స్త్రీలలో ఇది మరింత ఎక్కువగా కనబడుతోంది. దీన్ని జయించాలంటే ఒకటే మార్గం. చాలా తొలిదశలోనే దీని ఆనవాళ్లను కనిబెట్టాలి. రొమ్ముల్లో పెరుగుతున్న క్యాన్సర్ గడ్డలను.. చేతికి తగలటానికంటే ముందే గుర్తించాలి. దీనికి క్రమం తప్పకుండా 'మామోగ్రామ్' పరీక్ష చేయించుకోవటం ఒక్కటే మార్గం. దీనివల్ల క్యాన్సర్ చాలా సూక్ష్మాతిసూక్ష్మంగా, ఆనవాళ్లు కనబడుతున్నప్పుడే గుర్తించి, వెంటనే చికిత్స తీసుకోవటం ద్వారా క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేసుకోవచ్చు. కాబట్టి 40 ఏళ్లు పైబడిన స్త్రీలంతా తప్పకుండా ఏటా ఒకసారి మామోగ్రామ్ పరీక్ష చేయించుకోవాలి.



డా॥ పి.రఘురామ్
డైరెక్టర్
కిమ్స్-ఉషాలక్ష్మి బ్రెస్ట్ సెంటర్
హైదరాబాద్

● రెండోది- సాధారణంగా స్త్రీలు తమ రొమ్ములు ఎలా ఉంటాయో, ఎలా అనిపిస్తుంటాయో గమనిస్తూ.. వాటిలో ఏ కొంచెం తేడా వచ్చినా వైద్యులను సంప్రదించటం మంచిది. రొమ్ముల సైజు మారినట్లున్నా, రొమ్ముల్లో ఎక్కడైనా మందంగా లేదా గడ్డలా తేడాగా అనిపిస్తున్నా, చనుమొనల ఆకృతి మారి లోపలికి తిరిగినట్లున్నా, వాటిచుట్టూ కందినట్లున్నా, వాటి నుంచి స్రావాలు వస్తున్నా, సొట్టలు పడ్డట్లున్నా..రొమ్ముల్లో ఎక్కడన్నాగానీ, చంకల్లోగానీ నొప్పిగా ఉన్నా అశ్రద్ధ చెయ్యకుండా వైద్యులను సంప్రదించాలి.